# కాకి - పాము





అనగనగా నర్మదా నదీ తీరంలోని రాజమందిరం పక్కనే ఒక చెట్టు మీద ఒక వాయస కుటుంబం నివసిస్తోంది. వాయసం అంటే కాకి అని తెలుసు కదా పిల్లలూ...

సరే ఆ చెట్టు కింద ఒక పుట్ట కూడా ఉంది. ఆ పుట్టలో ఒక పెద్ద పాము ఉండేది. ఆ పాము, మన కాకి దంపతులు ఆహారం పెతుక్కోవడానికి బయటికి వెళ్ళగానే , చెట్టు మీదకి ఎక్కి కాకి పెట్టే గుడ్లని తిని చక్కా పోయేది.

ఇలా ప్రతిసారి అవుతూ ఉంటే ఏం చెయ్యాలో అర్థం కాక , మన కాకి బావ తల పట్టుకుని కూర్చుని ఉండగా, చటుక్కున ఒక ఆలోచన మెరిసింది.

సరే తర్వాత రోజు , మన కాకి బావ రాజుగారి అంతఃపురంలోకి వెళ్ళి అక్కడ రాణి గారు, ఆమె స్నేహితురాళ్ళు స్నానం చేస్తూ ఉండగా పక్కనే పెట్టిన ఆభరణాలలోనుంచి ఒక ముత్యాల హారం నోట కరుచుకుని ఎగిరింది.అది చూసిన రాణి గారు, భటులని ఆ హారం తీసుకుని రమ్మని పురమాయించారు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఆ భటులు పరుగులు పెడుతూ ఆ కాకి వెంట వెళ్ళారు. మన కాకి బావ ఉపాయం కొద్దీ ఆ ముత్యాల హారాన్ని,భటులు చూస్తూ ఉండగా చెట్టు కింద ఉన్న పుట్టలో పడేసింది.

అప్పుడు ఆ భటులు పుట్ట అంతా తవ్వేసరికి పాము బయటికి వచ్చింది. భటులు దానిని కఱ్ఱలతో కొట్టి చంపేసారు. తర్వాత ఇంకొంచెం లోతుకి తవ్వగానే పుట్టలో పడిపోయిన ముత్యాల హారం కనపడింది. భటులు దానిని తీసుకుని వెళ్ళి రాణిగారికి ఇచ్చేసారు.

కాకి బావ సంతోషించింది తన కుటుంబానికి పాము బాధ తప్పిపోయినందుకు.

చూశారా పిల్లలూ మరి ఇలా అపాయం లేని ఉపాయంతో శత్రువు బాధ వదుల్చుకోవచ్చు అని కాకి బావ నిరూపించింది.

Keywords: china pillala neeti kathalu, kaki pamu katha , bAla kathAnithi, balAnandam, telugu lo bAla sAhityam

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com